వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 134 | గురువారం | 23 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

## ఓటు ప్రాముఖ్యతపై ఫ్లాష్ మాబ్




ఓటింగ్ శాతం పెంచడంతోపాటు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేయాలన్న లక్ష్యంతో ములుగు రోడ్డు జంక్షన్‌లో గురువారం లాల్ బహదూర్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్), క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం (ఎస్వీఈఈపి) ఆధ్వర్యంలో విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్, వరంగల్ డీఎస్పీ భోజరాజు, డీఈఐఈ భూపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎ.రఘువీందర్ రెడ్డి, హింగే రాజేశ్వరరావు, ఉమ్మగోని శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

–వరంగల్ వాయిస్, వరంగల్

# రెడ్డి vs బీసీ

## పరకాలలో గెలుపెవరిదీ..

### త్రిముఖ పోటీలో కమలం వికసించేనా..
### కాళీ ప్రసాద్ అసెంబ్లీలో అడుగు పెట్టేలా ప్లాన్
### డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా బలహీన వర్గాలు
### ఒక్కటైన బీసీలు





పోరాటాల గడ్డ పరకాల నియోజకవర్గంలో ఎన్నికల పోరు 'రెడ్డి' వర్సెస్ 'బీసీ'గా మారింది. ఈసారి త్రిముఖ పోటీ కనిపిస్తున్నా.. రెడ్లకు వ్యతిరేకంగా ప్రధాన బీసీ కులాలన్నీ ఒక్కటవుతున్నాయి. పరకాల అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలనుంచి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు పోటీ చేస్తుండగా కాషాయం తరుపున బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు బరిలో నిలిచారు. దీంతో బీసీ నేత కాళీ ప్రసాద్‌కు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓటర్లు మూకుమ్మడిగా సహకరించాలని నిర్ణయించుకున్నారు. ఆయన విజయానికి వ్యూహాలు రచిస్తున్నారు. మొదటిసారి ఎన్నికల బరిలో నిలిచిన ఆయనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపేలా పక్కా ప్లాన్ వేస్తున్నారు. అలాగే పరకాల నియోజకవర్గంలో బీజేపీ శ్రేణులను సమన్వయ పరుస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. లెక్కలు ఎలా ఉన్నా బీసీలు ఈ నియోజకవర్గంలో డిసైడింగ్ ఫ్యాక్టర్ కానున్నారు.

- వరంగల్ వాయిస్, పరకాల

వివరాలు 2లో..

## పాలకుర్తిలో కారు జోరు




మంత్రికి నీరా'జనం'

ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

8లో

## కుటుంబ పాలన అవసరమా?

### బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటే
### ప్రముఖ నటి, కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి



8లో

# రెడ్డి VS బీసీ

## పరకాలలో గెలుపెవరిదీ..



### త్రిముఖ పోటీలో కమలం వికసించేనా..

### కాళీ ప్రసాద్ అసెంబ్లీలో అడుగు పెట్టేలా ప్లాన్

### డిసైడింగ్ ఫ్యాక్టర్ గా బలహీన వర్గాలు

### ఒక్కటైన బీసీలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల నియోజకవర్గంలో డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావును గెలిపించేందుకు బీసీలంతా ఒక్కటవుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టేందుకు ప్రణాళిక రచిస్తున్నారు. కాళీ ప్రసాద్ గెలుపుతోనే తమకు, తమ ప్రాంతానికి మేలు జరుగుతుందని భావిస్తున్నారు. ఎవరు ఎన్ని చెప్పినా, ఎన్ని ఇచ్చినా కాషాయం జెండా రెపరెపలాడించాలన్న కృత నిశ్చయంతో ఉన్నారు. ఎన్నికల ద్వారా బీసీల ఐక్యతను చాటేందుకు సిద్ధపడుతున్నారు. గెలుపే లక్ష్యంగా పక్కా ప్లాన్ తో డాక్టర్ సాబ్ పావులు కదుపుతున్నారు. ఒకవైపు బీసీలు, మరోవైపు బీజేపీ నాయకులంతా కాళీ ప్రసాద్ వెంట అడుగులు వేయడంతో ఆయన విజయం నల్లేరుపై నడకలా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### పురిటిగడ్డకు సేవ చేస్తా..

పురిటిగడ్డకు సేవ చేయాలన్న తలంపుతోనే రాజకీయాల్లోకి వచ్చానని, నా శ్వాస, ధ్యాస పేద ప్రజలకి అంకితం అని పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. పరకాలలో విద్యనభ్యసించిన తాను ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంత రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 'వరంగల్ వాయిస్' ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ పోరాటాల చరిత్ర గలిగిన పరకాల తన చేయి పట్టుకొని నడిపించి రాజకీయాల్లోకి తీసుకొచ్చిందన్నారు. మీ ఇంటి బిడ్డకు బీజేపీ ఒక అవకాశం కల్పించిందన్నారు. మీరు ఆశీర్వదిస్తే అసెంబ్లీలో అడుగుపెడతానన్నారు. బడా కాంట్రాక్టర్లు చల్లా ధర్మారెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డిలతో ఫాయిదా లేదన్నారు. స్థానికుడిగా తనను ఆదరిస్తే ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని హామీ ఇస్తున్నారు. పిలిస్తే పలికే వాడినన్నారు. ప్రజలే నా బలం.. ప్రజా సేవే లక్ష్యం అన్నారు. ఓటు వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించాలంటూ ఉద్బోధిస్తున్నారు. బీసీ బిడ్డగా తనను ఆశీర్వదించాలని కాళీ ప్రసాదరావు కోరుతున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నియంత తరహా పాలనను అంతం చేయడానికి ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన చూశారు. ఒకసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 30న జరిగే పోలింగ్ లో 'కమలం పువ్వు' గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నిజాయితీ మార్గంగా, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. అన్ని వర్గాలకు సరైన న్యాయం చేస్తానని డాక్టర్ కాళీ ప్రసాద్ రావు హామీ ఇస్తున్నారు.

### మాయ మాటలు నమ్మొద్దు..

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అవినీతిలో నెంబర్ వన్ గా నిలిచిందని పగడాల కాళీ ప్రసాద్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాయమాటలు చెబుతూ ప్రజల ముందుకు వస్తున్నారని వారి కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. నిజాం సర్కార్ ను మించిన దౌర్జన్యం తెలంగాణలో రాజ్యమేలుతోందన్నారు. నిజాం వంటి రాజులనే తరిమికొట్టిన తెలంగాణ ప్రజలకు దౌర్జన్యాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను ఎదుర్కోవడం ఎంత అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ మాత్రమే ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే పరకాల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలు తనను గెలిపిస్తాయని డాక్టర్ కాళీ ప్రసాదరావు తెలిపారు. పేదలు, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి పాటుపడే ప్రధాని నరేంద్ర మోడీ బాటలో నడుస్తానని, పరకాల గడ్డపై ఈసారి కాషాయ జెండా తప్పకుండా ఎగురుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తనను ప్రతి గ్రామంలో ప్రజలు ఆదరిస్తున్నారన్నారు.

### బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇవ్వాలి..

పోరాడి సాధించుకున్న తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబ పాలన నడుస్తోందని వారిని ఇంటికి పంపాలని డాక్టర్ కాళీ ప్రసాద్ రావు అన్నారు. బీఆర్ఎస్ కు ఈసారి వీఆర్ఎస్ ఖాయం చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటానని చెప్పి కుటుంబ పాలనతో అడ్డగోలుగా దోచుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. రాష్ట్రం మాఫియాకు అడ్డగా మారిందని, దానికి అక్కడ కేసీఆర్, ఇక్కడ చల్లా ధర్మారెడ్డి కారణమన్నారు. కాంట్రాక్టర్ల ముసుగులో పరకాలలో ఆయన చేయని దందా లేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ రైతు బంధు భూస్వాములకు చెల్లించారు తప్ప.. పేద రైతులు, కౌలుదారులకు చెల్లించలేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులను మోసగించారని, పేపర్ లీకులతో ప్రభుత్వ పాలన కొనసాగిందని ఆరోపించారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్ర ఖజానా చేరిందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఓట్లు వేస్తే మళ్లీ దొరల పాలనే వస్తుందన్నారు. మాయగాడు కేసీఆర్ ను ఇంటికి పంపాలని ఆయన కోరారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుల కన్న పరకాల నియోజకవర్గం మార్పును కోరుకుంటుందన్నారు. బానిస బతుకులకు స్వస్తి పలికి స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య పాలన కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని, ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేసి సరైన తీర్పు చెబుతారని డాక్టర్ కాళీ ప్రసాదరావు పేర్కొన్నారు.

### ఆగం కావొద్దు..

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ఆగం కావద్దని.. ఆలోచించి ఓటు వేయాలని పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు కోరారు. అభివృద్ధి, సంక్షేమం పేరిట అధికార పార్టీ వేల కోట్లు దండుకుందని ఆరోపించారు. సుస్థిర ప్రభుత్వాన్ని అందిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందన్నారు. ఆ పార్టీ మాయ మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారారని, కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రజాధనం దోపిడీ చేశారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజలు తిరగబడుతున్నారన్నారు. తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతోందని చెప్పారు. అందరికీ న్యాయం చేసేలా బీజేపీ మేనిఫెస్టో ఉందని, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని డాక్టర్ కాళీ ప్రసాదరావు తెలిపారు.







## కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి సర్పంచ్ సాతూరి స్వాతి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సమక్షంలో వార్డు మెంబర్లతో సహా కాంగ్రెస్‌లో చేరారు. పొన్నం వారికి కండువా కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో వార్డు సభ్యులు తాళ్లపెల్లి భిక్షపతి, పోలుఅశోక్, నాయకులు తాళ్లపల్లి సదానందం, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, చందరాజు శంకర్, గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల కుమార స్వామి, మాచర్ల సదానందం, శాగంటి వేంకటేశ్వర్లుతో పాటుగా పలువురు ఉన్నారు.

## మన మధ్య ఉండే మధన్ననే గెలిపిద్దాం



**వరంగల్ వాయిస్, కాటారం:** మన మధ్యనే ఉండే మధన్నని గెలిపిద్దామని భారత రాష్ట్ర సమితి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. గురువారం తెల్లవారుజామున కాటారం మండలం గూడూరులో బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సంతోషం శ్రీనివాస్ రెడ్డి, అయిత శకుంతల (తెలంగాణ శకుంతలక్క) ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. పుట్ట మధు చేపట్టబోయే ప్రత్యేక కార్యక్రమాల మేనిఫెస్టో కార్డులను ఓటర్లకు అందజేసి కారు గుర్తుకు ఓటేయాలని వారు కోరారు. అలాగే దంతాలపల్లిలో సుమారు 150మంది వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె వెంట నాయకులు వెంకటేశ్వరరావు, జోడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. శంకరంపల్లికి చెందిన కొంతమంది బీఆర్ఎస్ పార్టీలో పుట్ట మధు సమక్షంలో చేరినట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట జనార్ధన్ తెలిపారు.

## బహుజనులే రాజ్యాధికారం సాధించాలి

### బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ వినతి



**వరంగల్ వాయిస్, కాటారం :** సమాజంలో సగ భాగానికి ఎక్కువగా ఉన్న బహుజనులే రాజ్యాధికారం దిశగా పయనం సాగించాల్సిన అవసరం ఉందని మంథని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. కాటారం మండలంలో విస్తృతంగా పర్యటనలు చేసిన అనంతరం శంకరంపల్లిలో పలు పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జక్కు రాకేష్ సమక్షంలో సుమారు 150మంది యాదవులు చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బండం రాజమణి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, జాగరి మహేష్, పోత సంతోష్, అత్కురి శంకర్, ఉప్పుల వెంకటేశ్, కుసుమ బానయ్య, రాజబాబు, కొండపర్తి మురారి, లక్ష్మీనారాయణ, కామిడి ప్రమోద్ , తుల్సెగారి దేవేందర్, జనగాం సదవలి, బొర్రకుంట రాజయ్య, చింతల సంపత్, జిముడా రాజేష్, సాగర్, సంతు, తోటి మనోహర్, కుసుమ నరేష్ , వంగల రాజేంద్రచారి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సమర్థవంతమైన పాలన

### పరకాల అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామంలో ఎంపీ పసునూరి దయాకర్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి ప్రణాళికతో ముందుకెళు న్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఎలాంటి ప్రణాళిక లేదన్నారు. ఢిల్లీ నుంచి, కర్ణాటక నుంచి వచ్చే పొలిటికల్ టూరిస్ట్ లతో కలిగే ప్రయోజనం శూన్యమని స్పష్టం చేశారు. సమర్థవంతమైన పాలనను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపర్చాలని పేర్కొన్నారు. సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ఓట్లను అడుగుతున్నది. వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మరోసారి దీవించండి మరింత అభివృద్ధి చేసి.. మీ పిల్లల భవిష్యత్ కు బాటలు వేస్తానని తెలిపారు. ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి, అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పరితపించే మన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మరోసారి భారీ గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే ఝూటా మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న కేసీఆర్ కు మనమంతా మద్దతు తెలపాలని కోరారు. బొల్లికుంట గ్రామంలో వన్ సైడ్ గా కారు గుర్తుకు ఓటు వేసి చల్లా ధర్మారెడ్డి గారికి మెజారిటీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు గెలుపు తథ్యం



**వరంగల్ వాయిస్, కాటారం:** మంథని శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని, శ్రీధర్ బాబు ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊరూరా తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. కాటారం మండలంలో గురువారం దేవరామ్ పల్లిలో డీసీసీ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్నారెడ్డి, డాక్టర్ ఎలుబాక సుజాత, ఐత మధుసూదన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు జావీద్ ఖాన్, మాజీ సర్పంచ్ లక్ష్మి తదితరులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. శంకరంపల్లిలో కోలాటం ఆటపాటలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అంకుషాపూర్ గ్రామంలో మత పెద్ద ఇమామ్ ను కలిసి మైనారిటీలు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఇతోధికంగా సహాయం చేస్తుందని, రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు లబ్ధి పొందడానికి అవకాశంగా ఉంటుందని భావించి మైనారిటీలు తమ ఓటును కాంగ్రెస్ పార్టీకి అందించాలని వారు కోరారు. చిదినపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో బలవంతంగా చేరారని, వారు తమ సొంత గూటి పార్టీ అయినా కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, బండం వసంత రెడ్డి, మంత్రి విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఈనెల30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల జైపాల్, భాషని మార్కండేయ, మండల ఉపాధ్యక్షుడు మారపెల్లి గట్టయ్య, వరదరాజు, రమేష్, మారపల్లి రాజేందర్, ఎండీ రఫీ, పసునూటి రమేష్, యూత్ అధ్యక్షుడు సాదు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ ముమ్మర ప్రచారం



**వరంగల్ వాయిస్, పరకాల :** చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసమై ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ గురువారం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. చల్లా ధర్మారెడ్డిని మరోసారి గెలిపిస్తే హ్యాట్రిక్ సాధిస్తామన్నారు. రాబోయే రోజులలో ప్రజలు బాగోవులు మంచిగా ఉండాలంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని బలపరచాలని అన్నారు. ధర్మారెడ్డి మూడోసారి గెలిచి మంత్రి అవ్వడం వల్ల మన పరకాల అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనారు.

# కేసీఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తి కావాలి

### పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** దామెర మండలం కోగిల్వాయి, దామెర గ్రామాల నుంచి పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువత రాజీనామా చేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, సీనియర్ నాయకులు సధిరం పోచయ్య ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో బీఆర్ఎస్ విఫలమైందన్నారు. అభివృద్ధి చేశామని గొప్పగా ప్రచారం చేసుకున్నారనీ, వాటిని ప్రజలు నిలదీయాలని కోరారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు సైనికుల పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, ఎమ్మెల్యే ధర్మా రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకుంటున్నారని, ఆయనకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ వైపు మొగ్గు చూపుతున్న ప్రజలు

## గంట రవికుమార్ విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** డివిజన్ 35లో 125, 126, 132 బూత్ లలో హొటల్ లైను, మసీదు లైను, ఏసీ రెడ్డి నగర్, శివనగర్ ప్రాంతాల్లో డివిజన్ అధ్యక్షుడు ఇనుముల అజయ్, బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గురువారం తూర్పు నియోజకవర్గ బీజేపీ యువనేత గంట రవికుమార్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 9సంవత్సరాల పాలనలో కేంద్ర ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో అధికారంలో ఉండి కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోగా, భూకబ్జాలు, దౌర్జన్యాలతో కోట్లు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. బీఆర్ఎస్ పై విసుగు చెందిన ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. చదువుకున్న యువతకు ఉద్యోగావకాశాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు జీవనోపాధి లేకుండా పోయిందని, పన్నుల రూపంలో ధరలను రెట్టింపు చేశారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు దక్కడం లేదని మండిపడ్డారు. చిన్నపాటి వర్షానికే నగరం చెరువులను తలపిస్తోంది. ఈ సమస్య ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్నప్పటికీ ఇప్పటికి కూడా శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. పైరవీ లేనిదే సామాన్యుడికి ప్రభుత్వ పరంగా ఏ పనీ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రజలను ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజలను కలవడానికే ఇష్టపడడు, కాంగ్రెస్ అభ్యర్థి అసలు నియోజకవర్గానికే 5సంవత్సరాలుగా రాలేదని, ఇటువంటి వారికి ఓట్లు వేసి గెలిపిస్తే మన పిల్లల భవిష్యత్తును అంధకారంలో పడేసినట్లేనన్నారు. బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్ట మధుకే సంపూర్ణ మద్దతు



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం నేతలు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును మర్యాద పూర్వకంగా కలిశారు. విశ్వ బ్రాహ్మణ సంఘం పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. మీ నాయకత్వం మీద ప్రజల్లో విశ్వాసం బలంగా ఉందని, మీరు మళ్లీ ఎమ్మెల్యే కాబోతున్నారని, మీకు అండగా మేముంటామని, మీలాంటి మంచి నాయకుడు విజయం సాధించాల్సిందేనని తెలిపారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి మీరు చేసిన కృషి, మీరు చేసిన సేవలు, బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మిమ్మల్ని గెలిపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పుసాల వెంకటస్వామి, మడిపోజు బ్రహ్మం, పోలోజు వెంకటేశ్వర్లు, ఆరెందల సత్యనారాయణ, నాగయ్య, లక్ష్మి నారాయణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనం ఏ విధంగా అభివృద్ధి చెందిందో నియోజకవర్గాన్ని కూడా అదే రీతిలో అభివృద్ధి చేసుకుంటున్నామని బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనంలో గురువారం వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తు వారి సమస్యలు తెలుసుకొని, కేసీఆర్ భరోసాను వారికి వివరించి వారి ఓటును అభ్యర్థించారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తదనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్కుల అభివృద్ధిలో వాకర్స్ ది కీలక పాత్ర ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వాకర్స్ కోసం అహ్లాదకరమైన ప్రదేశాన్ని కేటాయించడంతో పాటు పచ్చని ప్రకృతిని, స్వచ్ఛమైన గాలిని అందించేందు కోసం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో అడుగడుగునా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. మళ్లీ రానున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధిని మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లెందుకు 30న జరగనున్న ఎన్నికల్లో మీరు మీతో పాటు మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు కేసీఆర్ భరోసాను వివరించి కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఇంటింటి ప్రచారంలో భాగంగా రేపు నడికూడ మండల కేంద్రానికి పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం నడికూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి కార్యక్రమాన్ని విజవంతం చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు, గ్రామ ఇంచార్జి సుధాటి వెంకటేశ్వర్ రావు, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి రావుల కిషన్, పీఏసీఎస్ డైరెక్టర్ ఊర సతీష్ రావు, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు దురిశెట్టి వెంకటేష్, సోషల్ మీడియా మండల ప్రధాన కార్యదర్శి బియ్యాల ప్రశాంత్ రావు, గ్రామ యూత్ అధ్యక్షుడు దుప్పటి సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, గోడిశాల రంజిత్, దుప్పటి మొగిలి, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర గెలుపునకు ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని బీసీ కాలనీలో, పెద్దకోడపాక గ్రామంలో గురువారం భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు కోసం గురువారం పార్టీ శ్రేణులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఏఎంసీ వైస్ చైర్మన్ నందన్, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్, నాయకులు గాదె రాజేందర్, పొడిశెట్టి గణేష్, వినుకొండ శంకరాచారి, మారేపల్లి మోహన్, కరణ్ బాబు, పాపయ్య, కర్ణాకర్, రమేష్, ఎంపీటీసీ బావిలాల వేణు, మాజీ సర్పంచ్ రవీందర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపులో భాగస్వాములం కావాలి

### కుసుమ సతీష్ బాబు



**వరంగల్ తూర్పు, నియోజకవర్గం :** ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపులో భాగస్వాములం కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం వరంగల్ తూర్పులోని 40వ డివిజన్ లో స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీజేపీకి ఓటువేసి గెలిపిస్తేనే రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కాగలమని, బీజేపీతోనే విద్య, వైద్య ఉచితంగా అందుతుందని, లేకుంటే అప్పులు, అరాచకాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కారు, కాంగ్రెస్ మాదిరిగా బీజేపీ కోట్ల రూపాయలు సంపాదించుకోలేదని, కోట్ల ప్రజల అభిమానం సంపాదించుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పుకు సంబంధించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు గౌడ కులస్తుల మద్దతు



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్‌పూర్ :** చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో గౌడ కులస్తులు బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కేసీఆర్, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని గౌడ కులస్తులందరూ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు జనగామ జిల్లా జడ్పీ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి గౌడ సంఘం మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కంకటి రవీందర్, అధ్యక్షుడు మాటూరి కిరణ్, గనగోని రమేష్, కంకటి రాజయ్య, మాటూరి శ్రీనివాస్, మట్ట యాదగిరి, వెంకన్న, యాదగిరి, కిష్టయ్య, రాజు, సాంబరాజు, ఎలేంద్రం, సత్తయ్య, వైకుంఠం, తాళ్లపల్లి సమ్మయ్య, తాళ్లపల్లి బొందయ్య, తాళ్లపెల్లి జగన్నాథం, చిల్పూర్ గ్రామ సర్పంచ్ రాజకుమార్, సోషల్ మీడియా ఇంచార్జి రంగు రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, కురవి :** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ రామసాయం సురేందర్ రెడ్డి, టీపీసీసీ గిరిజన ఆదివాసి వైస్ చైర్మన్ మాలోత్ నెహ్రు నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రామ్ నాయక్, సీనియర్ నాయకుడు ఎర్ర నాగేశ్వరరావు వారితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కురవి టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేంద్ర కుమార్, మండల ఉపాధ్యక్షుడు లింగ నాయక్, ఎస్సీ సెల్ కురవి మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, కురవి గ్రామ యూత్ నాయకులు తరాల వీరన్న, బూరుగుల కృష్ణ, గాజుల రాము, కత్తి వెంకన్న, దైద వీరయ్య, కురవి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు సామూహిక కుంకుమ పూజలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణంలోని సుప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజుల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవ పూర్వక వజ్రగ్రధిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశ దీపోత్సవ మహా అన్నదాన మహెూత్సవాలను శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్తీక మాసం నెల రోజులు ఆలయ ప్రాంగణంలో స్వామి వారి సేవకు సంబంధించిన పూజా కార్యక్రమాలను మహా అన్నదాన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ అర్చకులు ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున గురువారం ఉదయం నాలుగు గంటలకు సుప్రభాత సేవ ఉత్సవ అనుజ్ఞ విగ్నేశ్వర పూజ స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో కార్తీకమాస మహా అన్నదాన కార్యక్రమాన్ని పరకాలకు చెందిన రంగు సరోజ సత్యనారాయణ దంపతులు నిర్వహించారు. అల్పాహారాన్ని నూక కావ్య విజయ్ దంపతులు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శుక్రవారం కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో సాయంత్రం 7గంటలకు మహిళలతో సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరకాల పరిసర గ్రామాల మహిళా సోదరీమణులు సామూహిక కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## కాంగ్రెస్ డోర్ టూ డోర్ ప్రచారం



**వరంగల్ వాయిస్‌బీ హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి గెలుపు కోసం 4వ డివిజన్ లోని 44, 45, 46, 47, 48, 49, 50, 71, బూత్ లలో ఇంటింటికి ప్రచారంలో భాగంగా 4వ డివిజన్ అధ్యక్షుడు భాషబోయిన శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాషబోయిన శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డిని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. గెలిపిస్తే అభివృద్ధి కోసం అయన కృషి చేస్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** సోమిడి శివారులోని నేతాజీ ఫార్మసీ కళాశాలలో 62వ నేషనల్ ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా ఇండియన్ ఫార్మా న్యూటికల్ అసోసియేషన్, ప్రతిమ రిలీఫ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల సెక్రటరీ రాకేష్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన మరొకరి ప్రాణం కాపాడుతామని, ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక్కసారైనా రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబురావు, అధ్యాపకులు టీ.శ్రీకాంత్, ఎండీ. రవూఫ్, పావని, భార్గవి లత, ధరణి, సునీల్, అనిల్ కుమార్, రవళి, శశాంక, రాధాకృష్ణ, హిమబిందు, పల్లవి, శ్వేత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చేరిన శాయంపేట సర్పంచ్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల పెద్దకోడపాక సర్పంచి అబ్బు ప్రకాశ్ రెడ్డి, శాయంపేట ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా, అదే బాటలో శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సాదిక్, మాజీ వార్డు సభ్యుడు సామల రవీందర్, నాయకులు వల్పదాసి సదాశివుడు గురువారం టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు, కర్ణాటక రాష్ట్ర కోలార్ నియోజకవర్గ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అందరిని కలుపుకొని పనిచేస్తానని జీఎస్ఆర్ కు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, నాయకులు లక్ష్మీనారాయణ, సదాశివుడు పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### ప్రజాదీవెన యాత్రలో కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండల పరిధిలోని 1వ డివిజన్ ముచ్చర్ల గ్రామంలో ప్రజాదీవెన యాత్రను గురువారం వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ చేసిన అవినీతి పాలన అంతం కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో ప్రతి పేద వాడికి న్యాయం జరుగుతుందన్నారు. అలాగే మీరు ఈ నెల 30న చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే నియోజకవర్గ పెద్ద కొడుకుగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నమీండ్ల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకట నరసింహ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ అద్యక్షుడు తగెళ్లపల్లి తిరుపతి, మాజీ ఎంపీటీసీ అనీల్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్, దేవరకొండ అనిల్, 1వ డివిజన్ అధ్యక్షుడు నరేష్, మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన-సింగిలాల్, డివిజన్ అధ్యక్షుడు, గ్రామ అధ్యక్షుడు, మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గెలిపిస్తే కడియం మార్కు అభివృద్ధి చూపిస్తా

### బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి స్టేషన్ ఘన్ పూర్ గడ్డపై గులాబీ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మళ్లీ పీఠం ఎక్కే విధంగా కృషి చేద్దామని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కోరారు. గురువారం మండలంలోని అశ్వరావు పల్లి, ఖిలాసాపురం, వెల్ది గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు కడియం శ్రీహరికి అపూర్వ స్పందన లభించింది. దీనితో కడియం శ్రీహరి అశ్వరావుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతి నెల ఒకసారి గ్రామానికి వస్తానని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో నిర్మించనున్న దుర్గామాత నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ప్రజలకు తెలిపారు. ఉద్యమాలకు పురుడు పోసిన స్టేషన్ ఘన్ పూర్ లో అభివృద్ధి రాజకీయమేంటిదో చూపిస్తానని ఆయన తెలిపారు. నా జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితమని, నాకు ప్రజాసేవే తప్ప ఏ పని లేదన్నారు. కడియం శ్రీహరి కడిగిన బంగారమని ఆయన తెలిపారు. నా 30 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏ ఒక్క కేసు కానీ.. భూకబ్జాలు కానీ అవినీతి ఆరోపాలు కానీ నిరూపిస్తే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని ఆయన సవాల్ విడిచారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరకు అసలు ఘనపూర్ రాజకీయ పరిస్థితి తెలుసా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వారాల రమేష్, యాదవ్ అశోక్, డాక్టర్ బోల్లపల్లి కృష్ణ, జడ్పీటీసీ అజయ్, మణికంఠ బొల్లం, మాజీ జడ్పీటీసీ సభ్యులు మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ కుమార్ గౌడ్, నామల బుచ్చయ్య గౌడ్, పోకల శివకుమార్ గుప్తా, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి రెడ్డి గెలుపునకు ఎమ్మార్పీఎస్ నేతల ప్రచారం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ గెలవడం కోసం, భూపాల్ పల్లి నియోజకవర్గంలో చందుపట్ల కీర్తి రెడ్డి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నామన్నారు. 29 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటన్ని గుర్తించి ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట ఇవ్వడం, ఆయన మాట ఇస్తే తప్పకుండా నిలుపుకుంటాడని నమ్మకంతో గురువారం భారతీయ జనతా పార్టీ తరఫున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న మాదిగ బిడ్డలందరూ కీర్తి రెడ్డికి మద్దతు తెలిపి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి అయ్యేవిధంగా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మసిక సదయ్య, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముఖ్య ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ గజ్జి సదయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోకిల సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు దోర్నాల భరత్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సిల్వర్ పవన్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కాంతారావు, చందు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, అసెంబ్లీ కో కన్వీనర్ తాడికొండ రవి కిరణ్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శులు నరహరిశెట్టి రామకృష్ణ, మామిడి విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరకాల గడ్డపై కమలం వికసిస్తుంది

### బీజేపీ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాదరావు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల నియోజకవర్గంలో కారు, కాంగ్రెస్ పార్టీలు ఇక కనుమరుగే అని రాబోయే ఎన్నికల్లో పరకాల గడ్డపై కమలం వికసిస్తుందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. గురువారం ఆత్మకూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కపేట, కొత్తగట్టు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు కారు, కాంగ్రెస్ పార్టీలను కనుమరుగు చేస్తారని అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న వారిని ప్రజలు చూస్తున్నారని, వారికి ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో తెలియని పరిస్థితి, అలాంటి పార్టీ అభ్యర్థులను నమ్మి ప్రజలు ఎలా ఓటు వేసి గెలిపిస్తారని విమర్శించారు. బీజేపీ బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడంతో బీసీ కులాలన్నీ ఏకమై బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలని దృఢ నిశ్చయంతో బీసీలు ఐక్యమయ్యారని తెలిపారు. అందులో భాగంగానే మన బీసీ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావును గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. వర్షంలో సైతం ఓటర్లు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి బీజేపీలోకి వలసలు మొదలయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ భయ్యా రమ రాజు, వంగాల బుచ్చిరెడ్డి, సదానందం, సముద్రాల రవి తదితరులు పాల్గొన్నారు.

# చివరి సారి ఆశీర్వదించండి..

## ఎమ్మెల్యే రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** గత 35 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తు వస్తున్న.. ప్రజల ఆశ్వీర్వాదంతో ఆరు సార్లు ఎమ్మెల్యే గా గెలుపోంది నియోజకవర్గాని అభివృద్ధి బాటలో నడిపించిన, ఇప్పుడు జరిగేవి తన చివరి ఎన్నికలని, తనకే ఓటు వేయాలని ఓటర్లను బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి రెడ్యా నాయక్ కోరారు. తాను నిత్యం అందుబాటులో ఉండేవాడినని, ఇతరులకు ఓటు వేసి ఆగం కావద్దన్నారు. మంత్రైన తండాలోనే ఉంటానని, చివరిసారి మర్చపోని అభివృద్ధి చేసి, మెప్పుపోందుతానని రెడ్యానాయక్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అమ్మపాలెం, బంజర, ఉయ్యాలవాడ, వెన్నారం, గుర్రలకుంట తండా, రాముతండాల్లో ఆయన పర్యటించారు. మున్సిపల్ కేంద్రంలో జరిగిన రోడ్డు షోలో పట్టణ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆట, పాటలతో, కోలాటాల నడుమ పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ గుడి సెంటర్ లో జరిగిన సమవేశంలో ఆయన మాట్లాడారు. తన రాజకీయ జీవితంలో చివరి సారిగా జరుగుతున్న ఎన్నికలలో కారు గుర్తుపై ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూతవేటు దూరంలోనే తాను ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎటువంటి ఇబ్బందులు రాకుండా, ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ తోడుంటానన్నారు. ప్రజలు గమనించి ఓటు వేయాలని కోరారు. చెప్పుడు మాటలు విని ఓటును వృధా చేసుకోవదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నున్నరమణ, ఎంపీపీ బాలు నాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బోసు వెంకన్న, సర్పంచులు రాంబాయి శంకర్, సీతా రామయ్య, నల్లబెల్లి రమేష్, గుద్దేటి మల్లయ్య, జానకీ వెంకట్రామ్, నున్న జయలక్ష్మి జగన్, ఇస్లావత్ రాంచంద్రు, చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, యూత్ నాయకులు హరీష్ నాయక్, బోయిస సందీప్, కౌన్సిలర్లు కోండెటి హేమ చంద్ర శేఖర్, బసిక అశోక్, బోడ అమల హరిలాల్, వీరన్న, తేజావత్ సంధ్య రమేష్, అరుణ మధు, శరత్, సురేందర్ జైన్, వీరన్న, పోటు జనార్ధన్, పర్వీన్ సలీం, యశోధర్, కోఆప్షన్ సభ్యులు రోడ్ద ప్రతాప్, అజిత్ మియా, మల్లికాంబ శ్రీనివాస్, రాంభద్రం, గొర్ల సత్తిరెడ్డి, మైనార్టీ నాయకులు గౌస్, జంబు, వాజీద్, కేశబోయిన వెంకటేష్, జాల నరేష్, బొబ్బాల ఉపేందర్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్‌లో రావు పద్మ ప్రచారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి రావుపద్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నగరంలోని జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడాకారులను కలసి ఓటుకు బీజేపీకి వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమెను బాడ్మింటన్ క్రీడాకారులు శాలువాతో సత్కరించారు. రావుపద్మ భర్త అమరేందర్ రెడ్డి, క్రీడాకారులు పూజారి విజయ్, తౌటం సంతోష్ కుమార్, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కే



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపిన బీఆర్ఎస్ పార్టీకి అందరూ అండగా ఉండి మూడోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ విజ్ఞప్తి చేశారు. ఐనవోలు మండలం పున్నేల్ క్రాస్ రోడ్డులోని సత్యం గార్డెన్స్ లో వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి దివ్యాంగ పింఛన్ లబ్ధిదారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రశ్‌లో దివ్యాంగులు అనేక కష్టాలు పడ్డారని, తెలంగాణ ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దివ్యాంగులకు అండగా నిలిచారన్నారు. కేసీఆర్ ముందుగా పింఛన్‌ను ఒకేసారి రూ.200 వందల నుంచి 2వేలకు పెంచారన్నారు. ఆ తర్వాత మళ్లీ రూ.3వేలకు పెంచి, మొన్న రూ.4016 చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.6వేలకు పెంచుతామని తెలిపారు. అంతే కాకుండా దివ్యాంగులకు గృహలక్ష్మి, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. దేశ ప్రజలందరూ కేసీఆర్ వైపు, తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, దేశానికి ఆదర్శంగా నిలిపిన బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్న, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, నాయకులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులకు ఘన స్వాగతం



**వరంగల్ వాయిస్, పాకుర్తి :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి భర్త హనుమాండ్ల రాజేందర్ రెడ్డి అమెరికా నుంచి తొలిసారి గురువారం పాలకుర్తి గడ్డపై అడుగు పెట్టారు. తొలిసారి పాలకుర్తి గడ్డకు వచ్చిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులకు దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని మండలంలోని బంజర స్టేజి వద్ద వారికి శాలువా కప్పి సత్కరించి ఘన స్వాగతం పలికారు. బంజర స్టేజ్ నుంచి సింగరాజుపల్లి ధరావత్ తండా సీతారాంపురం మీదుగా దేవరుప్పుల మండల కేంద్ర చౌరస్తా వరకు భారీ బైక్, కార్ల కాన్వాయ్ తో స్వాగతం పలికారు. దేవరుప్పుల మండల చౌరస్తాలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, సీతారాంపురం సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, తోటకూరి రమేష్, పుల్లి గిల్ల వెంకన్న, దావెర అనిల్, కాడబోయిన వెంకన్న, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డాన్ బోస్కో నవజీవన్‌లో వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రైల్వే స్టేషన్ మూడో ప్లాట్ ఫారం వైపు ఉన్న డాన్ బోస్కో నవజీవన్ హెూంలో దాదాపు మంది 40పిల్లలకు మేనేజింగ్ ట్రస్ట్ అయిన డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ ఉచితంగా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ మాట్లాడుతూ పిల్లలు ఉదయం లేవగానే కొద్ది దూరం నడవాలన్నారు. అలాగే ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ప్రస్తుత ఈ సీజన్ లో ముఖ్యంగా చల్లటి గాలి వల్ల దగ్గు, దమ్ము, పడిశం, జ్వరాలు ఎక్కువ రావడానికి అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి వేడి నీరు త్రాగాలని, అలాగే పరిశుభ్రమైన వేడి వేడి ఆహారం తినాలని సూచించారు. అలాగే డాక్టర్ రాసి ఇచ్చిన మందులు గానీ, సమయం ప్రకారం వేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. మీరు మీ వయసులో ఉన్న వారందరూ ఆరోగ్యంగా ఉంటూ ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ తో పాటు డాన్ బోస్కో కోఆర్డినేటర్ దివ్య, రాజు, ఉపాధ్యాయులు శారద, అనిత, భారతి, వసంత, జ్యోతి, ఇంచార్జి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి చేస్తా

## బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్



**వరంగల్ వాయిస్, కాటారం :** మున్నూరు కాపు కులస్థుల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. కాటారం మండలంలో మున్నూరు కాపు యువత మండల అధ్యక్షులు తోట కోటేశ్వర్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు దబ్బేట రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కులస్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పుట్ట మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల సంఘ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం కాటారం మండలం మండలం గారెపల్లి గ్రామానికి చెందిన చీమల రాజయ్య పటేల్, చీమల వెంకటస్వామి పటేల్ లు వారి తండ్రి చీమల పోచయ్య పటేల్ జ్ఞాపకార్థం కాటారం మండలకేంద్రంలో 15 గుంటల భూమిని విరాళంగా ఇచ్చారు. కాగా మున్నూరు కాపు కుల సంఘ నాయకులు చీమల రాజయ్యకు సమ్మేళనం కార్యక్రమం వేదిక వద్ద శాలువతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ మున్నూరు కాపు సంఘం కుల సంఘ భవన నిర్మాణం కోసం రూ.50 లక్షల నిధుల కోసం సహకరిస్తానని సమ్మేళనం కార్యక్రమంలో వారు హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు ఐకమత్యంతో ఉండి హక్కులను కాపాడుకుంటూ, అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు కులస్తులంతా సహకరించి అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం అందరూ కలిసి కట్టుగా కేక్ కట్ చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దబ్బేట మహేష్, పెండ్యాల సంపత్, కవాల శేఖర్ తోట జనార్ధన్, చీమల వంశీ, కొట్టె రాజేశం, గట్టు రమేష్, బాసాని రవి, కాగిత విఠల్, రాజబాబు, మున్నూరు కాపు కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని కొత్తకొండ గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాలా ప్రకాష్ నేతృత్వంలో పొన్నం ప్రభాకర్ ను గెలిపించుటకు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తారని, ఉపాధి లేకుండా చేస్తారని అందుకే ప్రజలందరూ ఈ ఎన్నికలలో పాల్గొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల స్వామి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ఆనందం, తాళ్లపల్లి అశోక్, సుంచు రమేష్, కొత్తకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల కుమారస్వామి, సిద్ధమల్ల వెంకటేష్, ఉప సర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, పూదరి రవీందర్, సమ్మయ్య, రాయిశెట్టి వానేష్ పాల్గొన్నారు.

# మేము ఎంతో కష్టపడ్డాం



'అందరికీ నచ్చే సినిమా చేయడానికి మేమంతా ఎంతో కష్టపడ్డాం. ట్రైలర్ మాదిరిగానే సినిమా కూడా అందరినీ మెప్పిస్తుందని నా నమ్మకం' అన్నారు పంజా వైష్ణవ్ తేజ్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'ఆదికేశవ'. శ్రీలీల కథానాయిక. శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఎస్.నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను సోమవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వైష్ణవ్‌తేజ్ మాట్లాడారు. యాక్షన్, ఎమోషన్స్, కామెడీ అన్నీ ఉన్న సినిమా ఇదని, ఈ ఏడాది విడుదలైన వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి సినిమాల తర్వాత వస్తున్న పర్‌ఫెక్ట్ మాస్ సినిమా ఇదని, ఈ నెల 24న గ్రాండ్‌గా చిత్రాన్ని విడుదల చేస్తున్నామని నిర్మాత నాగవంశీ అన్నారు. రాధిక, జోజు జార్జ్, అపర్ణాదాస్, సుదర్శన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవి ప్రకాశ్‌కుమార్. కెమెరా: డడ్లీ, సమర్పణ: శ్రీకర స్టూడియోస్.

# త్రిషకు మెగాస్టార్ చిరంజీవి మద్దతు





కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిషపై తమిళ నటుడు మన్సూర్ ఆలీ ఖాన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై సినీలోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ విషయంలో తమిళ, టాలీవుడ్ చిత్ర ప్రముఖులు త్రిషకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు లోకేశ్ కనగరాజ్, నటి మాళవికా మోహనన్, గాయని చిన్మయి, టాలీవుడ్ హీరో నితిన్ సహా పలువురు స్టార్స్ త్రిషకు మద్దతు పలికారు. ఈ కాంట్రవర్సీపై తాజాగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. మన్సూర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు చిరు ఓ ట్వీట్ చేశారు. 'త్రిష గురించి నటుడు మన్సూర్ అలీఖాన్ చేసిన కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. ఇలాంటి వ్యాఖ్యలు కేవలం ఒక ఆర్టిస్ట్‌కు మాత్రమే కాదు ఏ స్త్రీని అనడానికి అయినా అసహ్యంగా ఉన్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలి. వక్రబుద్ధితో ఇలాంటివి మాట్లాడుతున్నారు. త్రిషకు మాత్రమే కాదు ఇలాంటి అనుభవం ఏ అమ్మాయికి వచ్చినా నేను అండగా, సపోర్ట్‌గా నిలబడతాను' అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ చిరు ట్వీట్ వైరల్ అవుతోంది.

## షారూక్‌ఖాన్ ఫ్యాన్స్‌కి పండుగే

బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం డంకీ. రాజ్ కుమార్ హిరానీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఢిల్లీ బ్యూటీ తాప్సీ పన్ను ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే 1 ఫస్ట్ వీడియో, ఇంట్రెస్టింగ్ పోస్టర్లు ప్రతీ ఒక్కరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటున్నాయి. తమ కోరికలు, కలలను తీర్చుకోవాలనుకునే ప్రయత్నం చేసే సామాన్య వ్యక్తుల స్నేహం, ప్రేమ, రిలేషన్‌షిప్ లాంటి అంశాల చుట్టూ సాగే కథ అంటూ ఇప్పటికే సినిమా ఎలా ఉండబోతుందో క్లారిటీ ఇచ్చాడు బాద్ షా. మేకర్స్ ఇక అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డంకీ ఫస్ట్ సింగిల్‌ను లాంఛ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. డంకీ నుంచి 2 రూపంలో సాంగ్‌ను రేపు విడుదల చేయనున్నారు మేకర్స్. రొమాంటిక్ ట్రాక్‌తో ఫన్ మెలోడీగా ఈ పాట ఉండబోతుందట. రాజ్‌కుమార్ హిరానీ ఫిలిమ్స్, రెడ్ ఛిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, జియో స్టూడియో బ్యానర్లపై రాజ్‌కుమార్ హిరానీ, గౌరీఖాన్ సంయుక్తంగా డంకీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డంకీ డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లల్లో విడుదల కానుంది. ప్రభాస్ నటిస్తోన్న సలార్ కూడా ఇదే రోజు విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద క్రేజీ పోరు ఎలా ఉండబోతుందోనని ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు సినీ జనాలు. డంకీలో బొమన్ ఇరానీ, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనిల్ గ్రోవర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అభిజాత్ జోషి, రాజ్‌కుమార్ హిరానీ, కనికా ధిల్లాన్ కథనందిస్తున్నారు.






# గ్లామర్ డోస్ పెంచిన నేహా శర్మ

నెట్టింట ఎప్పటికప్పుడు గ్లామర్ డోస్ పెంచేస్తూ.. కుర్రకారుకు నిద్రపట్టకుండా చేసే భామలకు ఇండస్ట్రీలో కొదవేమీ లేదు. ఈ జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బీహారీ బ్యూటీ నేహా శర్మ. రామ్ చరణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. ఎంట్రీతోనే తన అందాలతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న మంచి బ్రేక్ అందుకున్న ఈ భామ వరుణ్ సందేశ్ 'కుర్రాడు' సినిమాలో కనిపించింది. ఆ తర్వాత తెలుగు సినిమాలకు దూరమైపోయింది. అయితే తన ఫాలోవర్లు, టాలీవుడ్ మూవీ లవర్స్‌ను నిరాశపర్చకుండా సోషల్ మీడియా ద్వారా పలుకరిస్తూ ఎంటర్‌టైన్ చేస్తుంది. ఈ భామ నేడు పుట్టినరోజు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా అభిమానులు, ఫాలోవర్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. బర్త్ డే సందర్భంగా నేహా శర్మ బ్లూ బీచ్ వేర్‌లో తీసుకున్న సెల్ఫీ వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఎప్పుడూ ఏదో ఒక హాట్ వీడియోతో నెటిజన్లను ఇంప్రెస్ చేస్తూనే ఉంటుంది నేహా శర్మ . నేహా శర్మ చల్లటి వాతావరణంలో రెడ్ స్విమ్ షూట్‌లో హాట్ హాట్ లుక్‌లో మెస్మరైజ్ చేస్తూ.. చల్ల చల్లని ఐస్‌లోకి దిగి ఐస్ బకెట్ ఛాలెంజ్‌లో పాల్గొన్న విజువల్స్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.

# కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాలకు న్యాయం

**జాతీయ మాలల ఐక్యవేదిక అధికారి ప్రతినిధి కొత్త లక్ష్మీనారాయణ**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీతోనే పేదలు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని జాతీయ మాలల ఐక్యవేదిక అధికారి ప్రతినిధి కొత్త లక్ష్మీనారాయణ అన్నారు. తెలంగాణలో విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు ఆధ్వర్యంలో నగర మాల మహానాడు నాయకుడు, హనుమకొండ సిటీ అధ్యక్షుడు బందెల రాజేషఖన్నా వివిధ మహిళాసంఘాల సభ్యులు, కార్యకర్తలతోపాటు 15మంది న్యాయవాదులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొత్త లక్ష్మీనారాయణ, బందెల రాజేషఖన్నా మాట్లాడుతూ నాగరాజు గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# సమస్యలపై పూర్తి అవగాహన ఉంది

**అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తాం..**

**బీజేపీ వరంగల్ తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాటన్నింటినీ పరిష్కరిస్తామని బీజేపీ వరంగల్ తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు హామీ ఇచ్చారు. నగరంలోని 40వ డివిజన్ మైసమ్మగుడి, ఎస్సీ వాడ, కుమ్మరివాడ, ఉర్సు బొడ్రాయి, చట్లోల్ల గడ్డ ప్రాంతాల్లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు విస్తృత ప్రచారం నిర్వహించారు. కేంద్రం తెలంగాణకు చేసిన సహాయంతో పాటు కేసీఆర్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టారు. వాడవాడకూ తిరుగుతూ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ... గత పాలకుల స్వార్ధ రాజకీయాలతో ఈ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గత ఎమ్మెల్యేలు ఇక్కడి ప్రజలను ఓటర్లుగా చూశారు తప్ప వారికి చేసిందేమిలేదని విమర్శించారు. పేద ప్రజలు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతాల్లో ఎటువంటి అభివృద్ధి జరుగలేదని ఆరోపించారు. రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనను చూసిన ప్రజలు ఈ సారి ఎలాగైనా బీజేపీని గెలిపించుకోడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు ఆ పార్టీలు హంగూ అర్భాటాలకు పోయాయే తప్ప సామాన్య ప్రజలకు చేసిందేమిలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### 12వ డివిజన్‌లో..

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 12వ డివిజన్ డాక్టర్స్ కాలనీ, స్నేహ నగర్, మంగలి కుంట తదితర ప్రాంతాల్లోని పలువురు మహిళలు, యువకులు గురువారం బీజేపీలో చేరారు. వారికి పార్టీ రాష్ట్ర నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చంద్రశేఖర్, ఉడుత నరేష్, రవికుమార్, సతీష్, వెంకటేష్, అశోక్, అజారుద్దీన్, శిరీష, భాగ్య, రాధిక, దివ్య, సుస్మిత, రమాదేవి, సులోచన, కళావతి, సుల్తానా, స్వరూప తదితరులు ఉన్నారు.

# యూపీఎస్సీ ఇంజనీరింగ్‌లో 42వ ర్యాంక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** యూపీఎస్సీ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో వేముగంటి అభిషేక్ 42వ ర్యాంక్ సాధించి సత్తా చాటారు. హనుమకొండ ప్రాంతానికి చెందిన వేముగంటి రాంప్రసాద్-శ్రీదేవి దంపతుల కుమారుడు అభిషేక్ నగరంలోని సేయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. ఘట్ కేసర్ లోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యనభ్యసించిన అభిషేక్ నాగ్ పూర్ లోని నిట్ లో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో యూపీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో అభిషేక్ 42వ ర్యాంక్ సాధించి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

# పాలకుర్తిలో కారు జోరు

**మంత్రికి నీరా'జనం'**

**ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు**



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గంలో కారు జోరుమీదుంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం దేవరుప్పుల మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయనకు రామరాజు పల్లి, నిర్మల, సింగరాజు పల్లి గ్రామ ప్రజలు, కార్యకర్తలు, మహిళలు బతుకమ్మలు, కోలాటాలు, డప్పు చప్పుల్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో గోసపడ్డామన్నారు. మీ వద్దకు కల్లిబొల్లి మాటలు చెప్పేందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను మీ పాలనలో నీళ్లు ఎందుకు ఇవ్వలేదు, కరెంటు, రైతుకు పెట్టుబడి సాయం ఎందుకు ఇవ్వలేదు, వడ్లు ఎందుకు కొనుగోలు చేయలేదని నిలదీయండి అంటూ పిలుపునిచ్చారు. ఈనాడు సీఎం కేసీఆర్ రైతులకు నీళ్లు ఇచ్చి ఉచిత కరెంటు ఇచ్చి, రైతులకు పెట్టుబడి సహాయం అందించి, పండించిన పంటకు కొనుగోలు చేస్తున్న మహానీయుడని కొనియాడారు. పేదింటి ఆడబిడ్డ కళ్యాణానికి రూ.1,00,116 ఇచ్చి ఆదుకుంటున్న నాయకుడు సీఎం కేసీఆర్ కాదా అన్నారు. ఈ ఎన్నికలు సాధారణ ఎంపీటీసీ సర్పంచి జడ్పీటీసీ ఎన్నికలు కావు మీ పిల్లల భవిష్యత్తుని నిర్ణయించే ఎన్నికలు అని మంత్రి ఎర్రబెల్లి హెచ్చరించారు. అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. దళిత బంధు, గిరిజన బంధు, బీసీ బంధు వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల అభివృద్ధికి పాటుపడే నాయకుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు విని మోసపోతే గోస పడతామన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి, అధ్యక్షుడు తీగల దయాకర్, ఆయా గ్రామాల సర్పంచులు బండి స్నేహ, మల్లిపెద్ది శ్రీనివాసరెడ్డి, గోపాల్ దాస్ మల్లేష్, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, ఎంపీటీసీలు మేడ కళ్యాణి వెంకటేష్, పానుగంటి గిరి, ఆకావరం సృజన పెద్దారెడ్డి, నాయకులు ప్రధాన కార్యదర్శి చింత రవి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, మేకపోతుల నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సురేఖకు బీసీ ప్రజా సంఘం మద్దతు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పులో కొండ సురేఖ విజయమే లక్ష్యంగా తెలంగాణ బీసీ ప్రజా సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ ప్రకటించారు. ఓ సిటీలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండా సురేఖను గెలిపించడమే తెలంగాణ బీసీ ప్రజా సంఘం లక్ష్యమన్నారు. బీసీలను బీఆర్ ఎస్, బీజేపీలు మోసం చేశాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని రాహుల్ గాంధి ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా అనేక సేవా కార్యక్రమాలను చేసిన బీసీ మహిళ కొండా సురేఖ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్ శామంతుల శ్రీనివాస్, స్వప్న మురళి, మాజీ ఎంపీటీసీ పోచన స్వామి, టీబీసీపీఎస్ తూర్పు యూత్ అధ్యక్షుడు తోట శివ, బీసీ జిల్లా నాయకుడు కంచి రాజు, రావుల యాదగిరి, భిక్షపతి, నిమ్మకాయల సుధాకర్, శ్రీనివాస్, శృతి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పాలన అవసరమా?

**బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే**

**ప్రముఖ నటి, కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రాన్ని అవినీతిమయంగా మార్చిన కల్వకుంట్ల కుటుంబ పాలన అవసరమా అంటూ ప్రముఖ సినీ హీరోయిన్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయశాంతి ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమం పేరుతో తెలంగాణ మొత్తం దోచుకున్నాడని ఆరోపించారు. ఆయన పాలనతో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డికి మద్దతుగా గురువారం ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలన అవినీతిమయంగా మారిందన్నారు. ప్రాజెక్టుల్లో కమిషన్లు తీసుకోవడం తప్ప నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు. అందుకే కట్టిన నాలుగు సంవత్సరాలకే కాళేశ్వరం ప్రాజెక్ట్ బీటలు వారిందని ఆరోపించారు. లిక్కర్ కేసులో కవితను కాపాడేందుకు కేసీఆర్ బీజేపీతో జతకట్టాడన్నారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు.

### ఓటుతో బుద్ధి చెప్పాలి..

ఈసారి కేసీఆర్ కుటుంబనికి ఓటుతో బుద్ధి చెప్పాలంటూ విజయశాంతి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ సోనియా గాంధీకి అధికారం కట్టబెట్టి కృతజ్ఞత చాటుకోవాలన్నారు. అదే విధంగా వరంగల్ పశ్చిమలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వేస్తే మొదటి మంత్రి వర్గం సమావేశంలోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటించారు. రూ.500లరూ గ్యాస్ అందిస్తామన్నారు. కౌలు రైతులకు రూ.15వేల పెట్టుబడి సాయం చేస్తామన్నారు. వరి ధాన్యానాకి రూ.500 బోనస్, ఖాళీ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు అందిస్తామన్నారు. తెలంగాణ, ఓరుగల్లు ప్రజలు చైతన్యవంతులైనప్పటికీ కేసీఆర్ మోసం చేశాడన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు పడక భవనాలు నిర్మించి అర్హులకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. భాజపా నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారు. యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేయండి.. కేసీఆర్ కు పోటు పోడవండి అంటూ విజయశాంతి పిలుపునిచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com